కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
బుధవారం 06, సెప్టెంబర్ 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



## అన్ని వర్గాల మద్దతు ఉంది

# ఖమ్మం టికెట్ ఇవ్వండి

- కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీని కలిసిన జావేద్
- మైనార్టీలు, ఇతర సామాజిక వర్గాల నుంచి మద్దతు ఉందని ప్రకటన

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఖమ్మం అసెంబ్లీ టికెట్ తనకే కేటాయించాలని నగర కాంగ్రెస్ ప్రెసిడెంట్ మహమ్మద్ జావిద్ ఈరోజు స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ మురళీధర్ ను, స్క్రీనింగ్ కమిటీ సభ్యులు మహమ్మద్ సిద్దికిలను కలిసి ప్రత్యేకంగా కోరారు. టికెట్ తనకు ఇస్తే గెలిచే అవకాశాలను, స్థానికంగా ఉన్న సామాజిక సమీకరణాలను వారికి వివరించినట్లు తెలిసింది. ఖమ్మం నియోజకవర్గంలో మైనారిటీలు, కమ్మ సామాజిక వర్గం, బీసీలు, ఎస్సీ, ఎస్టీలు పూర్తిగా కాంగ్రెస్ మిగతా 2లో..





## సీఎం కేసీఆర్, మంత్రి పువ్వాడ

# చిత్రపటాలకు క్షీరాభిషేకం

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఖమ్మం మున్నేరు వరద ఉధృతి శాశ్వత పరిష్కారం చూపించిన రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారి కృషి మేరకు ఖమ్మం మున్నేరుకు ఇరు వైపులా ఆర్‌సీసీ వాల్ నిర్మాణ కోసం సిఎం కేసీఆర్ గారు రూ.690 కోట్లు మంజూరు చేసిన సందర్భంగా ఖమ్మం త్రీ టౌన్ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాల్వొడ్డు మున్నేరు బ్రిడ్జి వద్ద సీఎం కేసీఆర్‌కి రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చిత్ర పటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. మున్నేరు ఘటనను స్వయంగా చూసి చలించిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ విజ్ఞప్తి మేరకు మున్నేరు కు ఇరు వైపులా ఆర్.సి.సి వాల్ నిర్మాణ కోసం ప్రభుత్వం రూ.690 కోట్ల మిగతా 2లో..

# గృహలక్ష్మి నిబంధనలు మార్చండి

## 10వ తేదీ నుంచి జనసేవా దళ్ శిక్షణ..

## సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

గృహలక్ష్మి విషయంలో ప్రభుత్వ నిబంధన సొంతన లేనిదిగా ఉందని రేషన్ కార్డులు ఇవ్వకుండా రేషన్ కార్డు నిబంధన విధించడం ఏమిటని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ ప్రశ్నించారు. ఇచ్చినట్లే ఇచ్చి అర్హులకు దక్కకుండా చేయాలనేది ప్రభుత్వ ప్రణాళికలా ఉంది తప్ప మరొకటి కాదన్నారు. మంగళ వారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం శింగు నర్సింహారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పోటు ప్రసాద్ మాట్లాడుతూ డబుల్ బెడ్రూం మిగతా 2లో..


2లో..

## సీసీ రోడ్లు ప్రారంభించిన

# ఎమ్మెల్యే రాములు నాయక్

- సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఘన నివాళి
- హరితహారంలో భాగంగా మొక్కలు నాటిన ఎమ్మెల్యే

## అన్ని వర్గాల మద్దతు ఉంది

# ఖమ్మం టికెట్ ఇవ్వండి

(మొదటిపేజీ తరువాయి..)

పార్టీకి అనుకూలంగా ఉన్నారని వివరించారు. ఖమ్మం నియోజకవర్గంలో దాదాపు 50 వేల ఓట్లున్న మైనారిటీలు, 40 వేల ఓట్లున్న కమ్మ సామాజిక వర్గం, బీసీలు ఎస్సీ, ఎస్సీ, ఎస్టీలు.. తనకు టికెట్ ఇస్తే.. పార్టీకి అనుకూలంగా మరే అవకాశాల్ని వారికి జావేద్ వివరించారు.

మైనారిటీ కావడంతో.. ముస్లింలు, క్రిస్టియన్లు, ఇతర మైనారిటీలు కాంగ్రెస్ కు ఓట్లు వేస్తారని చెప్పారు. అలాగే బీసీ, ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ప్రభావం వల్ల, స్థానికంగా వారి కోసం గత పదేళ్లుగా అధికార పార్టీతో చేస్తున్న పోరాటాల వల్ల.. వారాంత కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా మారే అవకాశం ఉందని చెప్పారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా అన్ని డివిజన్లో ప్రత్యేకంగా అన్ని విభాగాల కాంగ్రెస్ కమిటీలని నియమించడం ద్వారా క్షేత్ర స్థాయిలో పార్టీని పూర్తిగా బలోపేతం చేయడం జరిగిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, విలువలు తెలిసిన వాడిగా పార్టీ కోసం పని చేస్తానని చెప్పారు. 1990లో ఎన్.ఎస్.యూ.ఐ ద్వారా కాంగ్రెస్ లోకి వచ్చినప్పటి నుంచి పార్టీ కోసం ఆహర్నిశలు పని చేశానని చెప్పారు. యూత్ కాంగ్రెస్, సేవాదల్, రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్, సంఘం, కాంగ్రెస్ పార్టీ జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్, నెహ్రూ యువ కేంద్రం, ప్రస్తుతం ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షుడు,, పీసీసీ మెంబర్ గా సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. ఖమ్మం జిల్లాలో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ, తెలంగాణ పీసీసీ పిలుపునిచ్చిన అన్ని కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అంతేకాక 2003లో కరెంట్ ఉద్యమంలో ప్రత్యేకంగా పాల్గొన చరిత్ర ఉంది. ప్రస్తుతం మంత్రి పువ్వడ అజయ్ కుమార్ చేస్తున్న అవినీతి అరాచకాలపై తిరుగులేని పోరాటాన్ని చేస్తున్నట్లు చెప్పారు. మంత్రికి వ్యతిరేకంగా మానవ హారాలు, క్షేత్ర స్థాయి ఉద్యమాలు, దిష్టి కొమ్మల దహనాలు చేయడం జరిగింది. ఇందుకు సంబంధించి పలు కేసులు కూడా నమోదు అయినట్లు వారికి వివరించారు.

## గృహలక్ష్మి నిబంధనలు

# మార్చండి..

(మొదటిపేజీ తరువాయి..)

పేరుతో దశాబ్ద కాలంగా పేదలకు ఇండ్ల కేటాయింపు జరగలేదని ఇప్పుడు గృహలక్ష్మి పేరుతో సొంత స్థలాలో ఇంటి నిర్మాణానికి అవకాశం కల్పించినప్పటికీ నిబంధనలు చూస్తే చిత్తశుద్ధి కనిపించడం లేదన్నారు. రేషన్ కార్డులు తెలంగాణ ప్రభుత్వం ఇంత వరకు జారీ చేయలేదని లేని రేషన్ కార్డును నిబంధనలో ఎలా చేర్చారన్నారు. ఇప్పటికైనా గృహలక్ష్మి పథకానికి సంబంధించి మరో అవకాశం కన్పించి రేషన్ కార్డు నిబంధనను సడలించాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఐ శత జయంతోత్సవాలను పురస్కరించుకుని ఖమ్మంలో జాతీయ స్థాయి జన సేవా దళ్ శిక్షణా శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. శతజయంతోత్సవాల సందర్భంగా ఢిల్లీలో లక్ష మంది రెడ్ షర్ట్ వాలంటీర్లతో కవాతు నిర్వహించనున్నామని అందులో భాగంగా శిక్షకులకు ఈనెల 10 నుంచి 19వ తేదీ వరకు ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేసినట్లు ప్రసాద్ తెలిపారు. 22 రాష్ట్రాల నుంచి 200 మంది ఈ శిక్షణకు రానున్నారని శిక్షణ పూర్తయిన తర్వాత తిరిగి రాష్ట్రాల స్థాయిలోనూ ఆ తర్వాత జిల్లా, మండల స్థాయిలో జన సేవాదళ్ శిక్షణ దేశ వ్యాప్తంగా కొనసాగుతుందన్నారు. ఇందు కొరకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామన్నారు. ఈ సమావేశం లో ఏఐటియుసి నాయకులు రావి శివరామకృష్ణ, గాదె లక్ష్మి నారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పగిడిపల్లి ఏసు, వివిధ ప్రజా సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే రాములు నాయక్

**కారేపల్లి, కెరటం న్యూస్ ప్రతినిధి**

పాత కమలాపురం, కొత్త కమలాపురం గ్రామాల్లో సీసీ రోడ్లను వర్షాన్ని సైతం లెక్కచేయకుండా వర్షంలోనే ప్రారంభించిన శాసనసభ్యులు లావుడియ రాములు నాయక్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ని గ్రామ ఆడపడుచులు ఘనంగా పూలతో హారతులు పట్టి, బ్యాండ్ మేళలతో ఘనంగా స్వాగతం పలికారు. సీసీ రోడ్లు ప్రారంభించిన అనంతరం మొక్కను నాటారు. ఆంజనేయ స్వామి ఆలయంలో గ్రామస్థులతో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొత్త కమలాపురం గ్రామంలో సీసీ రోడ్డు ప్రారంభించిన తర్వాత డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా వారి



చిత్రపటానికి పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారి వెంట మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్, ఎంపీపీ మాలోత్ శకుంతల, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాస్, సొసైటీ వైస్ చైర్మన్ ధారవత్ మంగిలాల్, సంత చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, నాయకులు ముత్యాల సత్యనారాయణ, తోటకూరి పిచ్చయ్య, అజ్మీర వీరన్న, బత్తుల శ్రీనివాస్, చాగంటి కోటయ్య, మండేపూడి కోటి, హెూటల్ శ్రీను, వడ్డే శ్రీనివాసరావు, వల్లల శ్రీనివాసరావు, ముప్పారావు వెంకయ్య, చాగంటి హనుమంతరావు, దుదిపాల భాస్కర్, ఎంపీటీసీ పాండ్య నాయక్, సర్పంచ్ లు గుగులోత్ పద్మ, వట్టం ఉమా రాణి, బాణోత్ కుమార్, మాలోత్ కిషోర్, కో ఆప్షన్ ఎండి హనీఫ్, సొసైటీ డైరెక్టర్ లు మర్సకట్ల రోశయ్య, దేగల ఉపేందర్, కో ఆప్షన్ ఎండి హనీఫ్, మైనార్టీ అధ్యక్షుడు షేక్ గౌస్ పాషా, యువజన నాయకులు భూక్య రాంకిషోర్, ఎర్రబెల్లి రఘు, బాణోత్ కోటి, గుగులోత్ హారు, బాణోత్ వీరన్న చక్రం, సాదిఖాన చైర్మన్ షేక్ షఫీ, అంగోత్ మత్రు, కల్తీ అరుణ్ కుమార్, ఉద్యమ నాయకుడు జూపల్లి రాము, తిప్పారపు నాగేంద్ర బాబు, తొగరు శ్రీను, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్, మంత్రి పువ్వాడ

# చిత్రపటాలకు క్షీరాభిషేకం

(మొదటిపేజీ తరువాయి..)

రూపాయిల నిధులు మంజూరు చేస్తూ జీవో విడుదల చేయటం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. దీనితో పాటు త్రీ టౌన్ ను అద్భుతంగా అభివృద్ధి చేసి రూ.180 కోట్లతో మున్నేరు పై కేబుల్ బ్రిడ్జి ను మంజూరు చేయడం ఖమ్మం కే అభివృద్ధి ఐకాన్ గా నిలువనుంది అని ఆనందం వ్యక్తం చేశారు. ఒకప్పుడు త్రీ టౌన్ ను వెనుక బడిన ప్రాంతంగా చూసేవారు అని, కానీ నేడు త్రీ టౌన్ విలువైన ప్రాంతంగా మార్చి వన్నె తెచ్చిన మంత్రి పువ్వాడ కు ధన్యవాదాలు తెలిపారు.. జై పువ్వాడ.. జై జై పువ్వాడ.. అంటు నినాదాలతో హెూరెత్తించారు.

75ఏళ్లుగా ఇక్కడ సమస్యను ఇప్పటి వరకు ఏ నాయకుడు పట్టించుకున్న పాపానపోలేదని కానీ మా కష్టాలు చూసిన మంత్రి పువ్వాడ స్పందించినందుకు వారికి మా జీవితాంతం రుణపడి ఉంటామని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మాటేటి అరుణ, పసుమర్తి రాంమోహన్, మాజీ కార్పొరేటర్ లు తోట రామారావు, మాటేటి నాగేశ్వరరావు, పాలడుగు పాపారావు, నాయకులు కన్నం ప్రసన్న కృష్ణ, రుద్రాగాని ఉపేందర్, తోట వీరభద్రం, మాటేటి కిరణ్, జాని, మల్లేశం, యాదగిరి, సైదులు, త్రీ టౌన్ ప్రాంత స్థానిక ప్రజలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# బలవంతపు సర్వే నిలిపివేయాలి

- రైతులపై అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలి
- రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

అమరావతి-నాగపూర్ హైవే నిర్మాణంలో రైతులకు సంబంధించిన భూముల బలవంతపు సర్వేను నిలిపి వేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఐ కార్యాలయంలో జరిగిన రైతుల సమావేశంలో గోవిందరావు. మాట్లాడుతూ పరిహారం విషయంలో తీవ్ర వివక్ష చూపుతున్నారని, కనీసం రైతులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా నిర్బంధించి సర్వే నిర్వహించడం నియంతృత్వాన్ని గుర్తుకు తెస్తుందన్నారు. రైతులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా సర్వేను నిర్వహిస్తుంటే ప్రశ్నించిన పాపానికి రైతులపై అక్రమ కేసులు ఎనమోదు చేస్తున్నారని గోవిందరావు తెలిపారు. రైతులపై పెట్టిన అక్రమ కేసులను తక్షణం ఉపసంహరించుకోవాలని ఆయన కోరారు. పరిహారం విషయంలో మార్కెట్ ధరకు అనుగుణంగా చెల్లించేందుకు ప్రభుత్వం పునః పరిశీలన చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కోరుతుందన్నారు. నాగపూర్-అమరావతి బాధిత రైతులు తీవ్ర భయాందోళనలో ఉన్నారని ఎప్పుడు ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. అధికార యంత్రాంగం రైతుల పట్ల సానుకూల ధోరణితో వ్యవహరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో రైతులు కూచిపూడి రవి, వేముల సతీష్, పెంట్యాల వెంకటేశ్వర్లు, అనుబోతు వెంకటేశ్వర్లు, ఆవుల సైదులు, వాల మధుసూదన్ రెడ్డి, జలగం రాజారావు, చిట్టిమోతు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## ముచ్చటగా మూడోసారి కేసీఆర్‌ని
# సీఎం చేయడమే ధ్యేయం
### వైరా బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ మదన్ లాల్





వనం నాగయ్య, కెరటం న్యూస్

త్వరలో జరగనున్న శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను అత్యధికంగా గెలిపించుకోవాలి. రాష్ట్రంలోని ప్రతిబిఆర్ఎస్ కార్యకర్త ముఖ్య మంత్రి కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయడమే మనందరి ధ్యేయం అని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ,వైరా మాజీ శాసనసభ్యులు బాణోత్ మదన్ లాల్ అన్నారు. మంగళవారం రాత్రి కొణిజర్లలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చిరంజీవి అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మండల పరిధిలోని బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్ జిల్లా నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైరా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ముఖ్యమంత్రి కేసీఆర్ వైరా మాజీ శాసనసభ్యులు బాణోత్ మదన్ లాల్‌ను ప్రకటించడం పట్ల బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు జిల్లా నాయకులు కార్యకర్తలు అందరూ మదన్ లాల్ కు అభినందనలు తెలుపుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నియోజకవర్గ అభ్యర్థిగా మదనలు గారిని ప్రకటించడం జరిగిందని అందరం ఒకే తాటిపై ఉండి కొణిజర్ల మండలంలో బీఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో తీసుకుపోవడమే ప్రతి ఒక్కరి ధ్యేయం అని అన్నారు. జరగబోయే ఎన్నికల్లో భానోత్ మదన్ లాల్ ను బాజి మెజార్టీతో గెలిపించాలన్నారు. అనంతరం వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోత్ మదన్ లాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమను చూసి దేశంలోని పలు రాష్ట్రాల ప్రజలు తెలంగాణ సంక్షేమ పథకాలు కావాలని కోరుకుంటున్నారు అన్నారు, రాష్ట్రంలోని ప్రతిబిఆర్ఎస్ కార్యకర్త ప్రతిబిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు అందరూ బిఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి ముచ్చటగా మూడోసారి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ను మూడోసారి కూడా ముఖ్యమంత్రి చేయాలని ఆయన అన్నారు. ఎవరికి ఎలాంటి తారతమ్యాలు లేవని మనందరం బి ఆర్ ఎస్ కుటుంబమని అంతా కలిసికట్టుగా ఉండి మీ అందరిలో ఒకడిగా ఉంటూ మీకు అండగా ఉంటానని మదన్ లాల్ అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరం గడపగడప వివరిస్తూ కేసీఆర్ సంక్షేమాన్ని తెలుపుతూ బీఆర్ఎస్ పార్టీ గెలుపు ధ్యేయంగా ముందుకు పోదామని, మీ అందరి సహకారం మీ అందరి ఋణం ఎప్పటికీ తీర్చుకోలేనని మీ అందరి ఆశీర్వాదంతోనే ముఖ్యమంత్రి కేసీఆర్ నన్ను బీఆర్ఎస్ అభ్యర్థిగా ప్రకటించడం జరిగిందని మీ ఆశీస్సులకు ఎప్పుడూ రుణపడి ఉంటాను అని మదన్ లాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు,పలువురు సర్పంచ్ లు,ఎంపిటిసిలు,వార్డు సభ్యులు,సొసైటీ అధ్యక్షులు, బీఆర్ యస్ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జెడ్పీ సర్వసభ్య సమావేశంలో
# పాల్గొన్న ఎమ్మెల్సీ తాతా మధుసూదన్

వనం నాగయ్య, కెరటం న్యూస్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లా ప్రజా పరిషత్ సమావేశానికి జిల్లా పరిషత్ చైర్పర్సన్ కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్ డా.ప్రియాంక అలాతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ పాల్గొన్నారు. సమావేశంలో వివిధ శాఖల అంశాలను చర్చించారు. తాతా మధుసూధన్ మాట్లాడుతూ మునుపటి సమావేశాల్లో చర్చించిన వాటిపై తీసుకున్న చర్యల నిమిత్తం సభ్యులకు నివేదికలను అందజేయాలని పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులు ప్రజలతో మమేకం అవుతారు కాబట్టే గ్రామస్థాయిలో సమస్యలు తెలుస్తాయని, అట్టి సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. రాష్ట్ర ఏర్పాటు తదుపరి చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అర్హులందరికీ ఇస్తామని చెప్పారు ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న పోడు భూముల్లో సాగు చేస్తున్న రైతులకు పోడు భూముల పట్టాలు ఇచ్చామని, పోడు భూములకు పట్టా జారీ ప్రక్రియలో అనేక చిక్కుముడులు దాటుకుంటూ ప్రజాప్రతినిధులు, జిల్లా యంత్రాంగం సహకారంతో జిల్లాలో పోడు సమస్యల శాశ్వత పరిష్కారాన్ని చూపినట్లు తెలిపారు. రైతులకు రైతుబంధు నిధులు కూడా మంజూరు చేస్తున్నామని చెప్పారు. గృహలక్ష్మి, బీసీ బంధు, మైనార్టీ బంధు, దళిత బంధు పథకాలు ప్రభుత్వం మార్గదర్శకాల మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికి విడతలు వారీగా అందజేస్తున్నామని చెప్పారు. వైద్యరంగంలో గత ఐదు సంవత్సరాల లో ఎంతో పురోగతి సాధించినట్లు, మరియు గతంలో ఖమ్మంలో మాత్రమే దయాలసిస్ కేంద్రాలు ఉండేవని, ఇప్పుడు జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో దయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేసి దయాలసిస్ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రం ఏర్పాటుకు ముందు ఒకటే ఉన్న వైద్య కళాశాలలు నేడు ప్రతి జిల్లాలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కలెక్టర్ నుండి దిగివస్థాయి సిబ్బంది వరకు చేస్తున్న విశిష్ట సేవలు వల్ల రాష్ట్రం ప్రగతి పథంలో పయని స్తుందని తెలిపారు. సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని, ప్రజాసమస్యలు పరిష్కారంలో ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజల కోసం పనిచేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో అందరం కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ డిఆర్డిఓ మధుసూదన్, సీఈవో జిల్లా పరిషత్ విద్యాలత, జిల్లా లైబ్రరీ చైర్మెన్ దిండిగల రాజేందర్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, జిల్లాలో ఉన్నటువంటి జడ్పిటిసి లో మరియు ఎంపీపీ లో పాల్గొన్నారు.

## మంద కృష్ణ మాదిగని కలిసిన
# మంత్రి పువ్వాడ అజయ్

హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

బీఆర్ఎస్ పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఖమ్మం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా తన పేరును ఖరారు చేయడం పట్ల మంగళవారం హైద్రాబాద్ లో ఎంఆర్ పీ ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ గారిని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు మర్యాద పూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు.



## డీసీసీబీ ఖాతాదారులకు అందుబాటులోకి
# యూపీఐ సేవలు

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ లిమిటెడ్ ఖమ్మం బ్యాంక్ నందు సేవింగ్స్ మరియు కరెంట్ ఖాతాలు కలిగిన ఖాతాదారులకు యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ఫేస్ (యూపీఐ) సర్వీసులను ది. 05.09.2023 న జరిగిన పాలకవర్గ సమావేశం నందు జిల్లా బ్యాంకు పాలకవర్గ సభ్యులు లాంఛనముగా ప్రారంభించడం జరిగినది. ఇట్టి సౌకర్యముతో గూగుల్ పే, ఫోన్- పే, పేటీఎం, వాట్సాప్ నందు రిజిస్ట్రేషన్ చేసుకుని నగదు బదులు సౌకర్యం పొందవచ్చును. ఈ సౌకర్యం పొందుటకుగాను తమ ఖాతానకు డెబిట్ కార్డు కలిగిన ఖాతాదారులు బ్రాంచి మేనేజర్లను సంప్రదించి సిబిఎస్ లో మీ యొక్క వివరములు రిజిస్ట్రేషన్ చేసుకొనవలెను. ఈ యొక్క సదుపాయం వలన ఒక ఖాతాదారుడు తమ యొక్క ఖాతా నుండి ఒక రోజునకు లావాదేవీల గరిష్టం పరిమితి రూ. 1.00 లక్ష వరకు బదిలీ చేసుకోవచ్చును. 24 గంటలు లావాదేవీలు జరుపుకునే సదుపాయం కలదు. కేవలం నగదు బదిలీ సౌకర్యం కల్పించడమే కాకుండా డొనేషన్స్, బార్కోడ్ స్కానర్ పేమెంట్స్, కరెంట్ బిల్లు, మొబైల్ రీఛార్జ్, ఇన్సూరెన్స్ మొదలగు వివిధ రకముల సేవలు కల్పించబడినవి. బ్యాంకు అధ్యక్షులు కూరాకుల నాగభూషయ్య మాట్లాడుతూ ఈరోజు నుండి మా బ్యాంకు నందు ఖాతా లు కలిగిన ఖాతాదారులకు యూనిఫైడ్ పేమెం ట్స్ ఇంటర్ఫేస్(యూపీఐ) సర్వీస్ ద్వారా నగదు బదిలీ సౌకర్యం కల్పించబడినది. పాలకవర్గ సభ్యుల సహకారంతో జిల్లా బ్యాంకును కమర్షియల్ బ్యాంకు నాకు దీటుగా పనిచేస్తూ, జిల్లా రైతాంగానికి, ఖాతాదారులకు అనేక విశేషమైన సేవలు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతున్నది. ఈ సౌకర్యాన్ని బ్యాంకు పరిధిలోని ఖాతాదారులు వినియోగించవలసినదిగా కోరుచున్నానని తెలియజేసినారు. బ్యాంక్ సీఈవో శ్రీ అట్లూరి వీరబాబు గారు మాట్లాడుతూ గత సంవత్సరం డిసెంబర్ నెలలో మొబైల్ బ్యాంకింగ్ (ఐఎంపీఎస్) ఆన్లైన్ సౌకర్యమును అందుబాటులోకి తీసుకురావడం జరిగినది. ఈరోజు యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ఫేస్ సర్వీసును పాలకవర్గం లాంచ నముగా ప్రారంభించి ఖాతాదారులకు అందుబాటులోకి తీసుకురావడం జరిగినది. కావున జిల్లా పరిధిలోని యావత్ రైతాంగము, ఖాతాదారులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకొనుటకు మీ పరిధిలో గల మా బ్రాంచినీ సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోగలరు. ఈ సౌకర్యమును ఖాతాదారులు విరి విరిగా వినియోగించుకొనవలసినదిగా తెలియజేసినారు.



# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

## స్మార్ట్‌కిడ్జ్‌లో ఘనంగా స్వయం పాలన దినోత్సవం







**ఖమ్మం, సెప్టెంబర్ 5, కెరటం న్యూస్**

స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో మంగళవారం విద్యార్థులే ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి స్వయం పాలన దినోత్సవాన్ని నిర్వహించారు. తొలుత భారత తొలి రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృ ష్ణన్ చిత్రపటానికి పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య ఘనంగా నివాళి అర్పించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పాఠశాలకు చెందిన 60 మంది విద్యార్థులు వివిధ తరగతుల ఉపాధ్యాయులుగా వ్యవహరించి చిన్నారులకు పాఠాలు బోధించారు. డీఈఓ గా, హెడ్మాస్టర్ గా, ఉపాధ్యా యులుగా, పి ఈ టి గా, స్కూ ల్ సబ్ స్టాఫ్ గా విద్యార్థులు చక్కగా బాధ్యతలు నిర్వహించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ విద్యార్థులకు ఉపాధ్యాయుల బాధ్యత వివరాలు తెలుసుకోవడానికి స్వయం పాలన దినోత్సవాన్ని నిర్వహిం చామన్నారు. గురువు సమాజానికి నిత్యం దిక్సూచిగా దోహదపడుతు న్నారన్నారు. ఉపాధ్యాయుల ద్వారానే శిష్యులు ఉన్నతంగా ఎదిగి సమాజ అభివృద్ధిలో భాగస్వా ములౌవుతున్నా రని పేర్కొ న్నారు. స్వయం పాలన దినో త్సవంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహు మతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, పాఠశాల ఉపాధ్యా యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# మానవత్వం చాటుకున్న కణతాల నరసింహారావు

### ఆటో కొనుగోలుకు రూ.20వేల ఆర్థిక సాయం

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న ఒ కుటుంబానికి చెందిన యువకునికి ఆటో కొనుగోలుకు రూ.20వేల అరగదిక సాయం చెసిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వీరాభిమాని కణతాల నరసింహారావును పలువురు అభినందిస్తున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. ఖమ్మం నగరంలోని స్థానిక 16 వ డివిజన్ దంసలాపురం కొత్త కాలనీ లో అద్దె ఇంట్లో నివాసం ఉంటూ ఆర్థిక స్థోమత లేక అద్దె ఆటో కి రోజువారీ డబ్బులు చెల్లిస్తూ ఆటో డ్రైవర్ గా జీవనం సాగిస్తున్న బొల్లికొండ రమేష్ అనే వ్యక్తికి 16 వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, రాష్ట్ర రవాణా శాఖా మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్ వీరాభిమాని కణతాల నరసింహరావు అండగా నిలబడి తన సొంత డబ్బులు రూ. 20,000 చెల్లించి సొంత ఆటో ఇప్పించటం జరిగింది. కణతాల నరసింహరావు ఆర్థికంగా అంత స్థితి మంతుడు కానప్పటికీ పేద వాడి కష్టాన్ని చూసి చలించే మనస్సు ఉన్న వ్యక్తిగా డివిజన్ ప్రజలు హర్షం వ్యక్తం చేసి, రాబోయే రోజుల్లో మరింత మంది బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలబడాలని కోరారు, ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నగర నాయకులు బొమ్మిశెట్టి రమేష్, అనిల్, సూరగాని నాగేంద్రబాబు పాల్గొన్నారు.

## గురుపూజోత్సవం సందర్భంగా

# వసతి గృహ అధికారులకు సన్మానం



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా మంగళవారం నాలుగో తరగతి ఉద్యోగుల భవన్ లో "గురుపూజోత్సవం" నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఖమ్మం డివిజన్లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, సంక్షేమ శాఖల లో పనిచేస్తున్న వసతి గృహ సంక్షేమ అధికారులను, తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించుకోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ నాలుగవ తరగతి ఎస్సీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శంకర్ నాయక్ గారు మాట్లాడుతూ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, నాలుగో తరగతి ఉద్యోగులు తమ హక్కుల కొరకు నిరంతరం పోరాడాలని వసతి గృహ సంక్షేమ అధికారులను, జిల్లా అధికారులను సమన్వయం చేసుకుంటూ తమ పనులు చేయించుకోవాలని, రాబోయే రోజుల్లో ఐక్యంగా ఉంటూ ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని చెప్పడం జరిగింది. మరో అతిథిగా విచ్చేసిన తెలంగాణ వసతి గృహ సంక్షేమ అధికారుల ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు మాట్లాడుతూ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు వివిధ డిపార్ట్మెంట్లలో పనిచేస్తూ చాలా మంచి సర్వీస్ అందిస్తున్నారు, వసతి గృహ సంక్షేమ అధికారులు మరియు నాలుగో తరగతి సిబ్బంది సమిష్టి కృషి వల్ల హాస్టల్స్ బాగా నడుస్తున్నాయని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు బిక్కు మాట్లాడుతూ పర్మినెంట్ ఉద్యోగులు మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు సోదర భావంతో మెలుగుతూ సమస్యల పరిష్కరించుకోవాలని చెప్పడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ఖమ్మం డివిజన్లోని ఎస్సీ ఎస్టీ బీసీ వసతి గృహ సంక్షేమ అధికారులు, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి రమణ, అసోసియేట్ ప్రెసిడెంట్ వసంతరావు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు జేఏసీ జిల్లా అధ్యక్షుడు వినోద్, ఎస్సీ ఎస్టీ ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తుల రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, అనీల్ ,మహిళా నాయకులు అంజమ్మ, ఇందిరా తదితరులు పాల్గొన్నారు.



# సమాజానికి దిక్సూచి ఉపాధ్యాయుడు

- విద్యావంతుల తయారీలో వారి పాత్ర ఎనలేనిది
- సెయింట్ థెరీసా హైస్కూల్ కరస్పాండెంట్ బ్రదర్ స్టీఫెన్





**చింతకాని, కెరటం న్యూస్**

సమాజానికి దిక్సూచి ఉపాధ్యాయుడేననీ, విద్యావంతుల తయారీలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిదని సెయింట్ థెరీసా హైస్కూల్ కరస్పాండెంట్ బ్రదర్ స్టీఫెన్ అభిప్రాయపడ్డారు. చింతకాని మండలం సెయింట్ థెరీసా హైస్కూల్ లో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమం లో పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం బ్రదర్ స్టీఫెన్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి నుంచి భారత ప్రథమ పౌరుడి స్థాయికి ఎదిగిన అరుదైన ఘనత సర్వేపల్లి సొంతమన్నారు. రాష్ట్రపతి కంటే తత్వ వేత్తగానే ఆయన ప్రపంచానికి ఎక్కువ పరిచయమయ్యారు అన్నారు, సర్వేపల్లి బాటలోని విద్యారంగాన్ని వినూత్న సంస్కరణలకు శ్రీకారం చుట్టడమే కాకుండా పెనుమార్పులు చేపట్టిన ఘనత మన పాలకులదే నన్నారు.

**ఆకట్టుకున్న ఆటలపోటీలు..:**

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా చిన్నారులు ఉపాద్యాయుల వేషధారణలో పాఠశాలకు హాజరయ్యారు. వారికి పాఠాలు బోధించిన టీచర్ల మాదిరిగానే చిట్టి పంతుళ్లు, పంతులమ్మలు తరగతి గది బోర్డులపై వారి చిట్టి చేతులతో బొమ్మలు గీస్తూ పాఠాలు చెప్పారు. ఇక వారి టీచర్లు కూడా భిన్నంగా పిల్లల మాదిరిగా ఆటలు ఆడారు. ఇ సందర్భంగా జరిగిన పోటీలలో గెలుపొందిన విజేతలకు బ్రదర్ స్టీఫెన్ ఉపాద్యాయులకు విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఉపాద్యాయులు గా పాఠాలు చెప్పిన చిన్నారులకు వారి ప్రతిభ ఆధారంగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు, ఉపాద్యాయులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి.





## భరత్ విద్యా సంస్థలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**మధిర, కెరటం న్యూస్**

ఖమ్మం జిల్లా మధిర పట్టణంలోని భరత్ విద్యా సంస్థలలో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మధిర మున్సిపల్ వైస్ చైర్ పర్సన్,పాఠశాల కరస్పాండెంట్ శీలం విద్యాలత,డైరెక్టర్ శీలం వెంకటరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి వివిధ రంగాలలో వారి సేవలని కొనియాడారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు డిబేట్,వ్యాస రచన పోటీలు నిర్వహించి ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.అనంతరం పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి మెమొంటోలను అందజేశా రు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కోటేశ్వరరావు, ఉమా, స్రవంతి, డీన్ రవీందర్ రెడ్డి, నాగరాజు, అజీమ్,పాషా, గణేష్, త్రివేణి, స్నేహిత, శశికళ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి జీవితానికి వెలుగు ఉపాధ్యాయుడు

**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్**

సెప్టెంబర్ 5వ తేదీ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో ఘనంగా ఉత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు సెల్ఫ్ టీచింగ్ డే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పదో తరగతికి చెందిన విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యా యులుగా మారి ఒకరోజు పాఠశాల నిర్వహణను చేయడం జరిగింది. అనంతరం నిర్వహించిన కార్యక్ర మంలో భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాలలో డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయుల యొక్క జీవితం సంపూర్ణంగా విద్యార్థులకు ఉన్నతి కోసమే అర్పణ చేస్తారని ఏ స్వార్థము లేకుండా విద్యార్థులు అభివృద్ధి చెందాలని కోరుకునేది కేవలం ఉపాధ్యాయుడు మాత్రమే అని అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఈరోజు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుగా పనిచేసి న విద్యార్థులను అభినందిస్తూ ఉపాధ్యా యుల యొక్క కష్టాన్ని అర్థం చేసుకుని వారి సూచనలను అనుసరించి జీవితంలో ఉన్నతంగా ఎదగాలని. అనంతరం ప్రతి ఘనపరిచిన విద్యార్థిని విద్యార్థులకు ప్రశం సా పత్రాలను అందించి అభినందించడం జరిగింది. కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





